ఆదాయం : 11

వ్యయం: 05

# రాశిఫలాలు

గౌరవం: 05

అగౌరవం: 03

## శ్రీ నందననామ సంవత్సర 2012 - 2013 సంవత్సర రాశి ఫలాలు

**సింహరాశి** - ఈ రాశి వారికి ఈ సంవత్సరము బాగుంది. కొన్ని చిక్కు సమస్యల నుండి బయటపడతారు. చాలా కాలంగా వేధిస్తున్న సమస్యలు, వ్యక్తులు దూరం అవుతాయి. ఋణాలు తీరుస్తారు. కొత్త ఋణాలు చేస్తారు. వ్యాపారంలో చిక్కుబడ్డ ధనం చేతికి అందివస్తుంది. స్త్రీవ ల్ల చెప్పుకోదగినటువంటి మేలు జరుగుతుంది. వృత్తి, ఉద్యోగాల పరంగా నూతన అవకాశాలు కలిసి వస్తాయి. గురుడు భాగ్యదశమ స్థాన సంచారం, రాహువు చతుర్ధ తృతీయ స్థాన సంచారం, కేతువు దశమభాగ్య స్థాన సంచారం, శని తృతీయ, ద్వితీయ స్థాన సంచారం, సూర్య చంద్రగ్రహణాలు, గురు,శుక్రమౌఢ్యములు ప్రధాన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యా సంస్థలు, గట్టి పోటీని, విమర్శలను ఎదుర్కొనవలసి వస్తుంది. సంతానానికి సంబంధించిన విషయాలలో కొన్ని కఠినమైన నిర్ణయాలు అనివార్యం అవుతాయి. వృత్తి పరంగా నక్క మనస్తత్వం కలిగిన వ్యక్తుల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. వృత్తిని వదులుకోలేక వీళ్ళ పోరు భరించలేక ఇబ్బందికరమైన వాతావరణం ఎదుర్కొనవలసి వస్తుంది. మిమ్మల్ని మీరు అతిగా గొప్పగా ఊహించుకోవడం వల్ల కొన్ని సందర్భాలలో ఎదుటివాళ్ళ విశ్వాసాన్ని కోల్పోతారు. మీలో వున్న లోపాలు సరిదిద్దుకోవడానికి ప్రయత్నిస్తారు. అమాయకులైన స్నేహితులను చాలా సందర్భాలలో ఆదుకోవాల్సిన బాధ్యత మీపై పడుతుంది. జీవితాశయాన్ని సాధించుకోవడానికి ఎనితోకొంత ఆర్థికపరమైన లబ్ది పొందడానికి మీరు చేసే ప్రయత్నాలు కొద్దిపాటి మంచి ఫలితాలను ఇస్తాయి. సమాజంలో అతి ముఖ్యమైన వ్యక్తులు మీకు సన్నిహితం అవుతారు. వాళ్ల ద్వారా వచ్చే ప్రయోజనాలు ఎలా ఉంటాయో మీరు ఊహించలేరు. సంసారంలో ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ అనే అంశాలు తలెత్తుతాయి. యజమానిగా మీకు ఎలాంటి గుర్తింపు లేదని గ్రహిస్తారు. మీ వాదనలు విన్నపాలు, స్నేహితులు, బంధువుల వద్ద ఆదరణకు నోచుకుంటాయి. అయితే వాళ్ళ సానుభూతి ఎందుకూ పనికి రాదు. విద్యా సంబంధమైన విషయాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన విషయాలు, విదేశీయాన, ఉదోయ విద్యా విషయాలు అతి కష్టం మీద ఫలిస్తాయి. తొమ్మిదవ స్థానంలో ఉన్న కేతుగ్రహం వల్ల ప్రతిష్ట దెబ్బతింటుంది. నమ్మక ద్రోహం ఎదురవుతుంది. దీని ప్రతిగా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించి చాలా వరకు సఫలీకృతమవుతారు. వ్యవసాయ సంబంధమైన విషయాలు, వ్యాపార సంబంధమైన విషయాలు. అనుకూలంగా ఉన్నాయి. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వారసత్వంగా రావల్సిన ఆస్తిపాస్తులు కోర్టు ద్వారా పరిష్కారం అవుతాయి. అవివాహితులైన వారికి వివాహం కుదురుతుంది. ఆధ్యాత్మికమైన కార్యక్రమాలను యాం త్రికంగా నిర్వహిస్తారు. ఆధ్యాత్మిక విషయాల పట్ల మీ మనస్సుకు మీరే సమాధానం చెప్పుకుంటారు. దొంగ స్వామీజీల వల్ల నష్టపోతారు. అన్నదానానికి విరాళాలు ఇస్తారు. ప్రపంచం అంత ఛీకొట్టిన స్వామీజీలను మీరు నెత్తికెక్కించుకుంటారు. సంతానం సంక్షేమం పట్ల మీరు అశ్రద్ధ వహిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వస్తాయి. సూర్యగ్రహణాల వల్ల ఇబ్బంది పడతారు. అలా గ్రహణాలు ఏర్పడినప్పుడు సర్పసూక్త సహిత మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించాలి.

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

నాగసింధూరం ధరించాలి. బంధువులలో ఏర్పడినటువంటి విభేదాలు పరిష్కరించడానికి మీరు మధ్యవర్తిత్వం చేయకండి. స్వల్పకాలిక వ్యాపార వ్యవహారాలు లాభిస్తాయి. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల ఏర్పడే చిక్కులను తప్పించుకోగలుగుతారు. కుటుంబంలో మరొకరి సంపాదన మొదలవుతుంది. ఇది మీకు ఊరట కలిగించే అంశంగా మారుతుంది. స్త్రీ సంతానం అండగా నిలుస్తారు. మీ మీద ఎలాంటి విమర్శలు రాకుండా వాళ్ళు అడ్డుకుంటారు. నరదృష్టి అధికంగా ఉంది. మీ వ్యక్తిగత వ్యాపార ఆర్థిక సంబంధమైన విషయాలు ఎంతగుట్టుగా ఉంటే అంతమేలు. ప్రేమ వివాహాలు చెప్పదగినవి కావు. తాత్కాలిక వ్యామోహంలో జీవితాన్ని కష్టాల పాలు చేసుకోవద్దు. జీవిత భాగస్వామితో విభేదాలు ఏర్పడతాయి. ఈరాశిలో జన్మించిన కొంతమంది శాశ్వతంగా విడిపోయే పరిస్థితులు గోచరిస్తున్నాయి. మహోన్నత శిఖరాలను అధిరోహించాలన్న మీ ఆశయాలకు సంబంధించిన కృషి పురోగతిలో ఉంటుంది. నిత్యం కాలభైరవాష్టకం పఠించండి. కాలభైరవ రూపు ధరించండి. మొండికి పడ్డ ఓ అధికారి మీమీద నిష్కారణ ద్వేషం వహించి ఎంతమంది ప్రముఖులు చెప్పిన మీకు అనుకూలంగా నిర్ణయం తీసుకోడు. ప్రతి విషయంలోనూ, మీ పాలిట సైంధవుడిలా అడ్డుపడుతున్న ఆ అధికారికి స్థాన చలనం సంభవిస్తుంది. ఇది మీకు ఎంతో ఊరట కలిగించే అంశంగా మారుతుంది. జీవిత స్థిరత్వం ఏర్పడుతుంది. ఈరాశిలో జన్మించిన సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి కూడా శక్తి సామర్థ్యాలకు తగిన మంచి ఉద్యోగము లభిస్తుంది. విదేశాలలో ఉద్యోగం చేయడానికి అవకాశాలు లభిస్తాయి. మోసగాళ్ళ మాటలు విని సొంతమనుషులను దూరం చేసుకుంటారు. ఈ విషయంలో జాగ్రత్త వహించండి. దురుసుగా మాట్లాడటం తగ్గించుకుంటారు. లౌకికంగా మాట్లాడటం నేర్చుకుంటారు. మీ కార్యక్రమాలన్నీ ప్రణాళికాబద్ధంగా గోప్యంగా ముందుకు సాగుతాయి. విలువైన భూమిని కొనుగోలు చేస్తారు. కమర్షియల్ ఏరియాలో ఒక అపార్ట్‌మెంట్‌ను కూడా కొనుగోలు చేస్తారు. మీ కొనుగోళ్ళన్నీ గోప్యంగా ఉంటాయి. ఉద్యోగంలో తాత్కాలికంగా బదిలీవేటు తప్పక పోవచ్చు. సాంకేతికపరమైన కారణాలు మీ పలుకుబడి బదిలీని నిలుపు చేస్తుంది. ఓ ముఖ్యమైన వ్యక్తికి మీ ఆంతరంగికులు కావడం వల్ల ఆ వ్యక్తి చేసే ప్రతి తప్పుడు పనికి మీరే కారణం అని కొందరు భావిస్తారు. అయితే వాస్తవ రూపంలో చెప్పుకోవాలంటే ఇది కొంతవరకు మాత్రమే నిజం!ఆ వ్యక్తి చేసే అన్ని పనులకు మీకు ఎంతమాత్రము సంబంధం లేదు. కష్టపడి మీ నిజాయితీ నిరూపించుకోవాల్సి వస్తుంది. కోర్టులు, తగాదాలు, వివాదాలు పోలీస్ స్టేషన్లు, మధ్యవర్తి పరిష్కారాలు ఇలాంటి సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది. ఈ సమస్యలన్నింటిని ఎదురొడ్డి పోరాడి విజయం సాధించిన కొంత అవమానంగా భావిస్తారు. సామాజిక సేవా కార్యక్రమాలకు ఎక్కువగా ఖర్చుపెడతారు. అయితే చందాల రూపంలో ధనం వస్తుంది. విదేశాల నుండి కుడా సహాయం అందుతుంది. మీ స్నిహితులైన రాజకీయ నిరుద్యోగులకు అధికార పీఠం లభిస్తుంది. గట్టి సంకల్పంతో శుభకార్యాలకు సంబంధించి భారాన్ని మీమీద వేసుకొని బంధువర్గానికి సహాయపడతారు. ఆర్థికంగా బబలహీనులైన వారికి మీ వల్ల పెళ్ళి యోగ్యత కలుగుతుంది. సంతాన పురోగతి బాగుంటుంది. ఆడపిల్లలను మీరు అతిగారాబం చేయడం వల్ల కొన్ని విమర్శలు వస్తాయి. ఎవరు ఎన్ని మాట్లాడుకున్న కూతురు పట్ల మీ ప్రేమాస్పదమైన వైఖరి మారదు. కుటుంబ సభ్యుల సౌకర్యం కొరకు అధికంగా ధనాన్ని ఖర్చు చేస్తారు. ఆర్థిక సమస్యలను నడిపే వారు చాలా జాగ్రత్తగా ఉండాలి. ప్రతి విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతి రోజూ సిద్ధగంధాన్ని ధరించండి. మీరు చేయాలనుకున్న కార్యక్రమాలు కొన్ని వెంటనే అమలు చేయలేక పోవుట. కార్యలయంలో కుళ్ళు రాజకీయాలు, రహస్య సంభాషణలు, మీ మానసిక ప్రశాంతతకు ఇబ్బంది కలుగజేస్తాయి. అంతంలేని

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

ఆలోచనలతో మీ మనస్సు ఆందోళనకు గురి అవుతుంది. దూరప్రాంతాల నుండి కలిసి వచ్చే ధనం వల్ల పలుకుబడి వల్ల మీ కార్యక్రమాలు సానుకూల పడతాయి. వృత్తి, ఉద్యోగాల రీత్యా ఎక్కువగా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. శత్రువర్గంలో ఉన్న వ్యక్తులు మిమ్మల్ని ఆశ్రయిస్తారు. ఇది మిమ్మల్ని ఆశ్చర్యం కలిగించే అంశంగా మారుతుంది. వారిని ఆదరిస్తారు. సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. నవగ్రహ దోషాలను నివృత్తి చేసుకోండి. ఎప్పుడులేని విధంగా శారీరక సౌఖ్యానికి విలువైన వస్తువులు ఏర్పరచుకుంటారు. సంవత్సర ద్వితీయార్థంలో భూమి సంబంధిత తగాదాలను త్వరిత గతిన పరిష్కరించుకోవాలని నిర్ణయించుకుంటారు. చర్చలు, ఇష్టాగోష్టులు, విందులు, వినోదాలు, సమావేశాలు మొదలైన వాటితో క్షణం తీరక లేకుండా గడుపుతారు. మీరు చేసే ప్రతి పనిలో ఆర్థిక ప్రయోజనాలు చూసుకుంటారు. కళాసాహిత్య, సాంస్కృతిక రంగంలో ఉన్నవారికి మంచి గుర్తింపు లభిస్తుంది. వ్యాపార లావాదేవీలలో నిర్మొహమాటంగా వ్యవహరించడం ఉత్తమము. విమర్శలు ఎదురైనా మీ పద్ధతులు మార్చుకోవాల్సిన అవసరం లేదు. అంత్యనిష్ఠూరం కన్నా, ఆది నిష్ఠూరమే మేలు. సమాజంలో పలుకుబడి గౌరవ ప్రతిష్ఠలు గల వ్యక్తుల సహాయ సహకారాలు లభించడం వలన చాలా విషయాలలో ప్రయోజనం చేకూరుతుంది. చాలా విషయాలలో స్త్రీల సహాయ సహకారాలు అందివస్తాయి. మీ జీవితభాగస్వామి పేరు మీద చేసే వ్యాపార వ్యవహారాలు లాభసాటిగా నడుస్తాయి. నూతన కోర్సులను అభ్యసిస్తారు. అన్యభాషలు అభ్యసించాలన్న కోరిక బలపడుతుంది. గతంలో మీరు పోగొట్టుకున్న స్థానాన్ని మీరు పొందగలుగుతారు. చాలా కాలంగా పరిష్కారం కాని ఓ ఆర్థిక సమస్య ఈ సంవత్సర ద్వితీయార్థంలో సానుకూల పడుతుంది. ధైర్యంతో తీసుకునే నిర్ణయాలు లాభిస్తాయి. వ్యవసాయరంగంలోని వారు శ్రమకు తగిన ఫలితాన్ని అందుకుంటారు. వ్యక్తిగత సంభాషణల ద్వారా ప్రత్యర్థుల రహస్య కార్యకలాపాలు తెలుసుకోగలుగుతారు. మీ వృత్తి యందు చేసిన పొరపాటుకు ప్రభుత్వానికి సంజాయిషీ చెప్పుకోవలసి వస్తుంది. ప్రయాణాలలో జాగ్రత్తలను మరువకండి. భాగస్వాములు ఏదో జరుగుతుందని మిమ్మల్ని భయపెడతారు. మీ సంకల్పానికి ఆటంకాలు కల్పిస్తారు. మీరు నేర్పుతో వీటి నుండి తప్పించుకుంటారు. వ్యాపార సంబంధమైన నూతన ఒప్పందములలో కొన్ని మార్పులకు మీరు అంగీకరించని కారణంగా అగ్రిమెంట్స్ వాయిదా పడతాయి. ప్రత్యర్థి వర్గంలోని గ్రూప్ రాజకీయాలను మీకు అనుకూలంగా మలచుకుంటారు. ఇలాంటి విషయాలలో కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయి. నిష్కారణంగా ముఖ్యమైన వ్యక్తులను, ఆత్మీయులను సన్నిహితులను అనుమానించి మానసికంగా దూరం చేసుకోకండి. మీ వల్ల శుభకార్యాలు వాయిదా పడ్డాయి అనే నిందలు రాకుండా జాగ్రత్త వహించండి. మీ మిత్రవర్గానికి శత్రువులైన వారందరికీ మీరు శత్రువులుగానే ఉండవలసిన అవసరం లేదని గ్రహించండి. కీలకమైన కొన్ని సందర్భాలలో ప్రతిభకన్నా అదృష్టమే కలిసి వస్తుంది. గురుమౌఢ్యమి, శుక్రమౌఢ్యమి వల్ల ఇబ్బందులు ఏర్పడతాయి. వ్యాపారంలో చేసే మార్పులు ప్రచారం సత్ఫలితాలను ఇస్తుంది. నూతన వాహన సౌఖ్యం ఏర్పడుతుంది. కొన్నిదుబారా ఖర్చులు, రహస్య ఋణాలు, దానాలు తప్పవు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వైద్య విద్య, మందుల వ్యాపారం, విదేశీయాన యత్నములు అనుకూల దిశగా పయనిస్తాయి. స్పెక్యులేషన్లో నష్టపోకుండా జాగ్రత్తపడటమే మీకు పరోక్షమైన లాభం. ఆర్థిక సంక్షోభంలో క్లిష్టమైన సమయంలో మీ సన్నిహితులైన వారి దగ్గర చెప్పుకోదగిన స్థాయిలో ధనం లేనప్పుడు మీ దగ్గర ఉన్న ధనం గొప్ప అవకాశాలను అందిస్తుంది. రూపాయి విలువ చేసే వస్తువు పావలాకి లభిస్తుంది. సాంకేతిక వైద్యరంగంలో, విద్యారంగంలో వినూత్నమైన మీ ఆలోచనలు ప్రజాదరణాలను నోచుకుంటాయి. మొత్తం

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

మీద గడిచిన కొన్ని సంవత్సరాల కన్నా ఈ సంవత్సరం బాగుంది. ఈ రాశివారు ఈ సంవత్సరము శక్తికంకణం ధరించడం మంచిది. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. సిద్ధగంధం ధరించండి. అన్నివిధాలా మంచి జరుగుతుంది.

**సింహరాశి స్త్రీలకు ప్రత్యేకం** - ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము బాగుంది. గృహనిర్మాణానికి సంబంధించిన మీ కల నెరవేరుతుంది. విద్య, సాంస్కృతిక సాహిత్యరంగాలలో రాణిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నిర్దిష్ట సమయం కేటాయిస్తారు. ప్రయాణాలలో జాగ్రత్తలు చాలా అవసరం. చతుర్థంలో రాహువు నీచలో ఉండటం వల్ల ఈ సూచన చేయడం జరిగింది. మీరు చేసే పూజలు మానసిక ప్రశాంతత ఇస్తాయి. మీ కోరికలు తీరడానికి దైవానుగ్రహం ఒక్కటే మార్గం అని మానసికంగా ఓ భావన నెలకొంటుంది. అతికష్టం మీద పోటీ పరీక్షలలో విజయం సాధించగలుగుతారు. మీ జీవితానికి స్థిరమైన మార్గాన్ని ఎటు పయనించాలో! ఎటుపోవాలో! మీరే నిర్ణయించుకోవలసి వస్తుంది. సన్నిహితులు ఎవరూ కీలక సమయంలో అండగా ఉండరు. జ్యోతిష్కుల సలహాలే మీకు మార్గదర్శకం అవుతాయి. నమ్మిన వ్యక్తి, ఆత్మీయుడు మీకు ఎప్పుడు అండగా ఉంటాడు. స్త్రీకి స్త్రీయే శత్రువన్న సామెత మీ విషయంలో నిజం అవుతుంది. ఉన్నత విద్య, పిహెచ్.డి. వంటివి పూర్తి అవుతాయి. విదేశీయాన ప్రయత్నాలు ఆకస్మికంగా ఫలిస్తాయి. పరోక్షంగా మీ మీద ఆధారపడ్డ రక్తసంబంధీకులకు, సన్నిహితులకు మీ శక్తికి మించిన సహాయం చేస్తారు. కొన్ని సందర్భాలలో స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవాలని భావించిన తండ్రి మీద వున్న ప్రేమ అందుకు అడ్డంకి అవుతుంది. మీ సంపాదనతో కొన్ని స్థిర చరాస్తులు కొనుగోలు చేస్తారు. జీవితభాగస్వామితో విభేదాలు సంభవిస్తాయి. కొంతమందితో విడిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అత్తగారింట పోరు తట్టుకోవడం కష్టం అవుతుంది. తల్లిదండ్రులకు, సన్నిహితులకు చెప్పలేని సమస్యలు వేధిస్తాయి. సభ్యసమాజానికి చెప్పలేని ఇబ్బందులు ఏర్పడతాయి. సంతానం లేని వారికి పుత్రసంతాన ప్రాప్తి కలుగుతుంది. అవివాహితులైన వారికి వివాహం జరుగుతుంది. దాదాపుగా స్వతంత్ర నిర్ణయాలతో వివాహం జరుగుతుంది.

పునఃవివాహ ప్రయత్నాలు చేసే వారు **భృగుపాశుపత హోమం** చేయించాలి. రాజకీయ సంబంధమైన పదవులు లాభిస్తాయి. ఆరోగ్యపరమైన విషయంలో జాగ్రత్తలు అవసరము. చాలా విషయాల్లో ఒంటరి అయి బాధ్యతలు నెత్తిన వేసుకొని ఈదాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఆర్థికపరమైన విషయాలలో అనేక చిక్కులు మీరే తీర్చగలుగుతారు. అత్మీయుల దృష్టి మీ ధనం మీదనే తప్ప మీ మీద కాదు. ఎంత శ్రమించినా ఎన్నివిధాలుగా సరిపెట్టుకున్న కుటుంబంలో పోరు తప్పదు. ఆరోగ్యసంబంధమైన విషయాలకు ఆయుర్వేదం, హోమియోపతిని ఆశ్రయిస్తారు. అందువల్ల మంచి ఉపశమనం లభిస్తుంది. కీర్తిశేషులైన వారి జ్ఞాపకాలు మిమ్మల్ని బాధిస్తాయి. గడచిన కొన్ని సంవత్సరాల కన్నా ఈ సంవత్సరము బాగుంది. ఇంద్రాణీ రూపు మెడలో ధరించండి. ప్రతి శుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీమహాలక్ష్మీదేవి పూజ చేయండి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. మంచి జరుగుతుంది.


# www.mulugu.com

H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills
Ph: 9014126121, 040-65891748


Copyright © 2012 mulugu.com All Rights Reserved